[2010] 1 SCR 1119

సత్యనారాయణ సుల్తానియా మరియు మరొకరు

వర్సెస్

ఛత్తీస్గర్ రాష్ట్రము

(ప్రత్యేక అనుమతి పిటిషన్ (క్రిమినల్) నెం.6289/2008)

జనవరి 22, 2010

[న్యాయమూర్తులు: శ్రీ అల్తమస్ కబీర్ మరియు శ్రీ సిరియక్ జోసెఫ్]

*మధ్య ప్రదేశ్ షెడ్యూల్ వస్తువుల డీలర్ (హోర్డింగ్లపై లైసెన్సింగ్ మరియు పరిమితి) ఉత్తరువులు, 1991 – 11వ నిబంధన – 11వ నిబంధనను ఉల్లంగించుట చేత ధాన్యమును జప్తు చేయుట – చట్ట బద్ధత – నిర్ణయం: నిబంధన 11 లో చూపిన విధంగా రవాణా సరుకుతో పాటుగా సంబంధిత పత్రములను తీసుకొనిపోవుట రవాణాదారుని బాధ్యత అయివున్నది – అట్టి పత్రములను రవాణా సరుకుతో పాటు తీసుకొని పోనందున, దాని జప్తు చేసి స్వాధీనపరచుకొనుట యందు ఎలాంటి చట్ట విరుద్ధత లేదు – మధ్యప్రదేశ్ నిత్యావసర వస్తువుల (ధరల ప్రదర్శన మరియు ధరల నియంత్రణ) ఉత్తరువులు, 1997 – 6(2) వ నిబంధన.*

*పదాలు మరియు పద బంధాలు: మధ్యప్రదేశ్ షెడ్యూల్ వస్తువుల డీలర్ (హోర్డింగ్లపై లైసెన్సింగ్ మరియు పరిమితి) ఉత్తరువులు, 1991 యొక్క నిబంధన 2(e) మరియు మధ్యప్రదేశ్ నితా వసర వస్తువుల (ధరల ప్రదర్శన మరియు ధరల నియంత్రణ) ఉత్తరువులు, 1997 నందలి నిబంధన 2(a) యొక్క సందర్భములో "వ్యాపారి" అన్న పదము యొక్క అర్ధమును వ్యక్తీకరించుట – చర్చించబడింది.*

2వ పిటిషనర్ కు చెందిన సరుకు రవాణా వాహనము నందు వంద సంచుల ధాన్యము రవాణా చేయుచుండగా వాటిని మధ్యప్రదేశ్ నిత్యావసర వస్తువుల (ధరల ప్రదర్శన మరియు ధరల నియంత్రణ) ఉత్తరువులు, 1997 – 6(2) వ నిబంధన ప్రకారము జప్తు చేసి స్వాధీనపరచుకొనుట జరిగింది. స్వాధీనపరచుకొను ఉత్తరువులను సెషన్స్ న్యాయమూర్తి మరియు ఉన్నత న్యాయస్థానము సమర్ధించింది.

ఈ ప్రత్యేక అనుమతి యందు నిబంధన 2 (a) చూపబడిన "వ్యాపారి" అన్న పదము మధ్యప్రదేశ్ షెడ్యూల్ సరుకుల వస్తువుల డీలర్ (హోర్డింగ్లపై లైసెన్సింగ్ మరియు పరిమితి) ఉత్తరువులు, 1991 నందలి నిత్యావసర వస్తువులతో వ్యాపారము చేయుచున్న ఏ వ్యక్తి అయినా అన్న అర్థాన్ని కలిగి వుంటుందని మరియు ఒకవేళ అట్టి ఆదేశముల ప్రకారము ఒక సరుకును 200 క్వింటాళ్ళ కన్నా ఎక్కువ పరిమాణము కన్న యెక్కువ సరుకుతో వ్యాపారము చేయుచున్నట్లయితే, ఇప్పుడు ప్రశ్నించబడిన సరుకు 100 క్వింటాళ్ళ ధాన్యము మాత్రమే అయినందువలన, అది పరిమితుల ఆదేశములు 1991 యొక్క నిబంధనలను ఆకర్షించదు మరియు, అందువలన జప్తు మరియు స్వాధీనపరచుకొనుట అన్యాయము మరియు చట్ట విరుద్ధము.

ప్రత్యేక అనుమతి కొరకు చేయబడిన దరఖాస్తును కొట్టివేస్తూ, ఈ న్యాయస్థానము:

నిర్ణయం: 1. మధ్యప్రదేశ్ షెడ్యూల్ సరుకుల వస్తువుల డీలర్ (హోర్డింగ్లపై లైసెన్సింగ్ మరియు పరిమితి) ఉత్తరువులు, 1991 "వ్యాపారి" అన్న పదము 200 క్వింటాళ్ళ కన్నా యెక్కువ పరిమాణములో నిత్యావసర వస్తువులతో వ్యాపారము చేయుచున్న వారిని కలుపుకొనుటకు ఉద్దేశించినది కాదు. శాసనము యొక్క ఉద్దేశ్యము వ్యాపారవేత్త అనువాడు, 200 క్వింటాళ్ళ కన్నా ఎక్కువ పరిమాణములో షెడ్యూల్ లో చూపబడిన ఆహార ధాన్యములతో ఒకసారి వ్యాపారము సాగిస్తాడని మరియు అది ప్రస్తుత కేసు నందు అది ఒక్క లావాదేవీకే పరిమితము కాలేదు. రవాణాదారుడు, తనతో పాటుగా సరుకు రవాణాకు చెందిన పత్రములను అన్నింటిని లైసెన్సింగ్ ఆదేశములు, 1991 యొక్క నిబంధన 11 లో చూపబడినట్లుగా, కనీసము గుర్తింపు కోసమైన, తనతో తీసుకొనిపోవలసిన బాధ్యత వున్నది, అందువలన రవాణా చేయబడుతున్న సరుకు, దాన్ని వుపయోగించవలసిన ప్రయోజనమునకు కాకుండా, వేరే విధంగా వుపయోగించుటకు వీలు కాదు. లైసెన్సింగ్ ఆదేశములు, 1991 యొక్క 11వ నిబంధన యందు చూపబడిన పత్రములన్నియు సరుకు రవాణా చేయు సమయము నందు వెంట తీసుకొని రావలెనన్న నిబంధన చేయకున్న, ఆ పత్రములు లైసెన్సింగ్ ఆదేశములు, 1991 నందు చూపబడిన ఆహార ధాన్యముల రహస్య వ్యాపారమునకు వ్యతిరేకంగా రక్షింపబడుతాయి. రశీదు లేదా ధరల పట్టి, వినియోగదారుడి పేరు, లైసెన్స్ నెంబరు ఏదైనా, లావాదేవీల తేదీ, అమ్మబడిన ధాన్యము పరిమాణము అనునవి, లైసెన్స్ దారుని చేత, సరుకును గూర్చిన లావాదేవీ యొక్క ప్రమానికతను ఋజువు చేస్తుంది. ధాన్యము, ఏదైతే రవాణా చేయబడుతున్నదో, అప్పుడు అట్టి దస్త్రములు అన్నీ దాని వెంట వుండుట అవసరము. [పెరాలు 11 మరియు 13] [1125-F-G; 1126-A-B; 1126-D-F]

**2. నియంత్రణ ఆదేశములు, 1997 యొక్క నిబంధన 6(2) ప్రకారము స్వాధీనపరచుకొను కార్యవర్తనములు అన్నియు, నియంత్రణ ఆదేశములు, 1991 యొక్క నిబంధన 11 ప్రకారము ఆరోపించబడిన కార్యవర్తనములకు లోబడి వుంటాయి. ఉన్నత న్యాయస్థానము యొక్క ఉత్తరువులలో కలుగచేసుకొనుటకు ఎలాంటి కారణము లేదు. [పేరాలు 14 మరియు 15][1126-F-G]**

క్రిమినల్ అప్పిలేటు అధికార పరిధి: యస్.ఎల్.పి. (Crl.) నెం.6289/2008.

ఛత్తీస్గఢ్ ఉన్నత న్యాయస్థానము, బిలాస్పూర్ యొక్క క్రిమినల్ రివిజన్ నెం.459/2002 నందు 18.3.2008 నాడు వెలువరించిన తీర్పు మరియు ఉత్తరువుల నుండి.

పిటిషనర్ల తరపున: శ్రీ సుమన్ సిన్హా, శ్రీ ప్రశాంత్ మిశ్రా, శ్రీ గౌరవ్ అగర్వాల్.

ప్రతివాది తరపున: శ్రీ అనిరుద్ధ పి. మయీ.

న్యాయస్థానము యొక్క తీర్పును న్యాయమూర్తి **శ్రీ ఆల్తమస్ కబీర్** వెలువరించినారు.

1. బిలాస్పూర్ లోని ఛత్తీస్గఢ్ ఉన్నత న్యాయస్తానము క్రిమినల్ రివిజన్ నెం.459/2002 ను 18 మార్చి 2008 నాడు కొట్టివేసిన తీర్పు మరియు ఉత్తరువులకు వ్యతిరేకముగా ఈ ప్రత్యేక అనుమతి పిటిషన్ దాఖలు చేయబడింది.

2. ఇందుకు సంబంధించిన వాస్తవాలు సంక్షిప్తంగా – 3 ఫిబ్రవరి, 2000 నాడు, 2వ పిటిషనర్ అయిన హేమంత్ కుమార్ కు చెందిన MP-23DA 2115 అను వాహనములో దాని యొక్క డ్రైవరు రమేశ్ సాహు ఒక వంద బస్తాల ధాన్యము రవాణా చేయుచుండెను. అట్టి డ్రైవరు, బజరంగ్ రైస్ మిల్ యొక్క లెటర్ పాడ్ పైన రాసిన ఒక లేఖ ఆధారంగా అట్టి ధాన్యాన్ని రవాణా చేయుచుండెను. దారి మధ్యలో ఆ వాహనము ఆహార తనఖి అధికారి చేత సోదా చేయబడి అందు గల ధాన్యము జప్తు చేయబడెను. మధ్యప్రదేశ్ నిత్యావసర వస్తువుల (ధరల ప్రదర్శన మరియు ధరల నియంత్రణ) ఉత్తరువులు 1997 యొక్క నిబంధన 6(2) ప్రకారము కార్యవర్తనములు ప్రారంభించబడి కలెక్టరు గారి చేత జప్తు చేయబడిన ధాన్యము స్వాధీనపరచుకొనుటకు ఆదేశములు జారీ చేయబడినవి. దానిపై దాఖలు చేయబడిన అప్పీలు, గౌరవనీయ సెషన్స్ న్యాయమూర్తి, బిలాస్పూర్ చేత క్రిమినల్ అప్పీలు నెం.65/2001, 13 మార్చ్ 2001, కలెక్టరు మరియు పరిమితి మంజూరు చేయు అధికారి, జాగీర్ చంపా కేసు నెం.60/2000 నందు వెల్లడించిన ఆదేశములను దృవపరుస్తూ అప్పీలు కొట్టివేయబడింది. అట్టి అప్పీలు ఆదేశాలు పునర్విచారణ కొరకు ఛత్తీస్గఢ్ ఉన్నత న్యాయస్థానము యొక్క బిలాస్పూర్ న్యాయ పీఠము నందు ప్రశ్నించబడి అది కూడా 18 మార్చ్ 2009

నాడు కొట్టివేయబడింది. అట్టి ఆదేశములే ఈ ప్రత్యేక అనుమతి దరఖాసు నందు ప్రశ్నించబడిన అంశము.

3. ప్రత్యేక అనుమతి పిటిషన్ కు మద్దతుగా శ్రీ సౌరభ్ సుమన్ సిన్హా, న్యాయవాది, ఉన్నత న్యాయస్థానము యొక్క ఆదేశములను ఎన్నో ఆధారములపైన ప్రశ్నించినాడు. మధ్యప్రదేశ్ నిత్యావసర వస్తువుల (ధరల ప్రదర్శన మరియు ధరల నియంత్రణ) ఉత్తరువులు 1997, ఇకముందు దానిని "నియంత్రణ ఆదేశములు 1997" గా సూచిస్తాము". అందలి "వ్యాపారి" అన్న నిర్వచనము ప్రకారము, పిటిషనర్లు, ప్రశ్నింపబడిన ధాన్యము రవాణా యందు ఎలాంటి అన్యాయము చేయలేదని వాదించినాడు. నిబంధన 2(a) "వ్యాపారి" అనే పదము యొక్క నిర్వచనమును, ధాన్యము చిల్లరగా లేక టోకుగా లేక నిలువవుంచి, టోకుగా గాని చిల్లరగా గాని ఏ ధ్యాన్యాన్ని అయిన అమ్ముట, అట్టి వ్యాపారము ఇతర వ్యాపారములకు అదనంగా చేయువాడని సూచించినారు, కానీ చిల్లర వ్యాపారి కానీ వీధుల వెంట తిరిగి అమ్మేవాడు కాదు, అని నిర్వచిస్తుంది. నిత్యావసర సరుకుల చట్టము, 1955 నందలి సెక్షను 3 నందు గల అధికారములు అమలుపరుస్తూ, రాష్ట్ర ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వమును సంప్రదించి, 10 సెప్టెంబర్, 1988 నాటి ప్రకటన ద్వారా "వ్యాపారి" అన్న పదము యొక్క నిర్వచనాన్ని సవరించుట జరిగిందని నివేదించినారు. "అక్రమ నిలువల లైసెన్సింగ్ మరియు పరిమితి ఆదేశము, 1991, యొక్క అనుసూచియందు చేర్చబడిన నిత్యావసర సరుకుల వ్యాపారి అన్నది "వ్యాపారి" అన్న పదము యొక్క సవరణ ప్రకారము చేర్చబడినది మరియు ఒకవేళ అట్టి ఆదేశముల ప్రకారము మరియు ఏ సమయమందు కానీ 200 (రెండు వందల) క్వింటాళ్ళ కన్నా ఎక్కువ పరిమాణములో గల వ్యాపారము చేయువాడు అని అర్థము.

4. శ్రీ సిన్హా, లైసెన్సింగ్ ఆదేశములు, 1991 నందలి "వ్యాపారి" అన్న పదము యొక్క నిర్వచనము, ఎక్కడ "వ్యాపారి" అన్న పదము నిబంధన 2(e) నందు విశదీకరింపబడిందో, దాని ప్రకారము ఎవరు కొను, అమ్ము మరియు నిలువవుంచు వ్యాపారము నందు నిమగ్నమై ఉండి షెడ్యూల్-I నందు చూపబడిన ఆహార ధాన్యములను, ఒకేసారి 100 క్వింటాళు గాని అంత కన్నా ఎక్కువ గాని మరియు అన్ని ఆహారధాన్యములకు సంబంధించినంత వారు 50 క్వింటాళ్ళు కానీ ఎక్కువగాని ఒకే సారి ఉంచుకొని వ్యాపారము చేయువాడికి ఈ నిర్వచనము వర్తిస్తుందని తెలిపినారు. ఇంకా కొన్ని సరుకుల విషయము కూడా ఇక్కడ సూచించుట జరిగింది కానీ, అది మన ప్రయోజనమునకు కానీ మనకు సంబంధించదు. కేంద్ర ప్రభుత్వము యొక్క ముందస్తు సమ్మతితో, రాష్ట్ర ప్రభుత్వము 27 ఏప్రిల్, 1998 నాటి ప్రకటన ప్రకారము, అట్టి లైసెన్సింగ్ ఉత్తరువు, 1991 ను సవరించింది, అందులో "వ్యాపారి" అన్న పదమును ఒక వ్యక్తి, భాగస్వామ్య వ్యాపార సంస్థ, ఒక

సంఘము లేక అమ్మట కొరకు కొనుట, అమ్మట అను వ్యాపారము చేయు తలంపుతో అందు నిమగ్నమైనది (తన ద్వారా, తన సొంత వ్యవసాయము చేత ఉత్పత్తి చేయబడినా, సరుకులను దాచి పెట్టుట, అనునది కాకుండా) మరియు వాణిజ్యపరమైన వ్యాపారమునకు ప్రతినిధిగా, చక్కర కాకుండా, అన్ని విధములైన షెడ్యూల్ సరుకులను క్రమబద్ధీకరించు వాడుగా ఒకే షెడ్యూల్ సరుకులను 200 క్వింటాళ్ళకు ఎక్కువ పరిమాణములో షెడ్యూల్ సరుకలతో వ్యాపారము చేయువాడిగా సవరించబడింది. కాబట్టి "వ్యాపారి" అన్న పదము, ఒకే సమయము నందు ఒక షెడ్యూల్ సరుకును 200 క్వింటళ్ళ కన్నా తక్కువ పరిమాణములో వ్యాపారము చేయు వానిని అది తనలో చేర్చుకోదని శ్రీ సిన్హా నివేదించినాడు. ఒకేసారి 200 క్వింటాళ్ళ కన్నా ఎక్కువ షెడ్యూల్ సరుకులతో లావాదేవీలు జరిపినప్పుడు మాత్రమే లైసెన్సింగ్ ఉత్తరువులు, 1991 ఆకర్శింపబడుతాయని నివేదించినారు.

5. ఇచ్చట రవాణా చేయబడుచున్న సరుకు 100 క్వింటాళ్ల ధాన్యమే అయినందువలన, అది పైన ఉదహరించిన లైసెన్సింగ్ ఉత్తరువులు, 1991 నిబంధనలను ఆకర్షించదని అందువలన వాటి జప్తు మరియు స్వాధీనపరచుకొనుట, ఏ విధమైన న్యాయపరమైన ఆధారము లేనిది మరియు అన్యాయమైనది అని న్యాయవాది నివేదించినారు.

6. శ్రీ సిన్హా లైసెన్సింగ్ ఉత్తర్వుల యందు ప్రశ్నించబడిన సరుకల యొక్క రవాణాదారుడు కానీ సరుకులు రవాణా చేయబడుతున్న వాహనము యొక్క డ్రైవరు కానీ రశీదు, ధరల పట్టిక లేదా సరుకుల వివరాలు తెలిపే ధరల పట్టికని తన వెంట తీసుకొని వెళ్లవలెనని బలవంతము ఏది లేదని మరియు లైసెన్సింగ్ ఉత్తరువు, 1991 యొక్క నిబంధన 11, అనుమతి పొందిన వ్యక్తి రశీదు లేదా ధరలపట్టిక యొక్క ఒక నకలును వినియోగదారునికి అతని పేరుతో సహ, చిరునామా, లైసెన్సు నెంబరు, వినియోగదారుని పేరు మరియు లైసెన్సు నెంబరు (ఒకవేళ ఏదైనా వున్నట్లయితే), లావాదేవీల యొక్క తేదీ, అమ్మబడిన సరుకు పరిమాణము, స్వీకరించిన మొత్తము వివరములతో యిచ్చి, దాని యొక్క రెండవ ప్రతిని తనవద్ద వుంచుకొని లైసెన్సింగ్ అధికా గాని లేదా అతని అనుమతి పొందిన అధికారి దాని కొరకు గట్టిగా అడిగినప్పుడు దాన్ని చూపించాలి. శ్రీ సిన్హా 11వ నిబంధన సరుకు రవాణాదారుని పైన, పైన వుదహరించిన పత్రములను, పైన చూపిన నిబంధనలో చెప్పిన విధంగా తనతో తీసుకొని వెళ్లవలసిన అవసరము లేదని నివేదించినాడు. వాస్తవానికి, వాహనము యొక్క డ్రైవరు తనతో పాటుగా మొదటి పిటిషనర్ బజరంగ్ రైస్ మిల్, సర్గఊన్ కు 3వ ఫిబ్రవరి, 2000 నాడు వాహనము నెం.MP-23DA-2155 నందు ఒక వంద బస్తాల ధాన్యము, 75 క్వింటాళ్ళ బరువు వున్నది, పై వాహనము ద్వారా పంపుతున్నామని మరియు దానిని స్వీకరించి, చెల్లింపులు మరియు ఖాళీ ధాన్యపు సంచులు, రవాణా వాహనము యొక్క డ్రైవర్ రమేశ్ సాహుతో పంపించాలని వ్రాసినాడు. మండి

అధికారులు హాజరుగా లేనందు వలన, దాని యొక్క బిల్ మరియు లైసెన్స్, మిల్లుకు తరువాత పంపబడునని కూడా అందులో చూచింపబడింది. వాస్తవంగా, వాహనమునకు సంబంధించిన రూ.39,375-00 లకు 3 ఫిబ్రవరి, 2000 నాటి అరువు పట్టి, కొనుగోలుదారుడైన బజరంగ్ రైస్ మిల్, సర్గావోన్, వారికి రవాణా చేయబడిన సరుకు చెల్లింపు నిమిత్తము పంపబడింది.

7. శ్రీ సిన్హా, పై వివరణల దృష్ట్యా, ధాన్యము జప్తు మరియు వాటిని స్వాధీనపరచుకొనుట పూర్తిగా నిరంకుశమైనదని, అందువల దానిని కొట్టి వేస్తూ, జప్తు చేయబడిన వస్తువులను తనకు తిరిగి యివ్వవలేనని ఉత్తరువులు ఇవ్వవలసినదిగా కోరినాడు.

8. అయితే, చత్తీస్గర్ రాష్ట్రము తరపున వాదిస్తూ, శ్రీ అనిరుద్ధ P.మయీ లైసెన్సింగ్ ఆదేశములు, 1991 నందలి "వ్యాపారి" అన్న నిర్వచనము, 27 వ ఏప్రిల్, 1998 ద్వారా "వ్యాపారి" అన్న పదాన్ని, వ్యక్తులు షెడ్యూల్ సరుకుల వ్యాపారము నందు ఒక్కసారి 200 క్వింటాళ్ళ కన్నా ఎక్కువ వ్యాపారము నందు నిమగ్నమై వుంటారో, అన్న పదాన్ని కలుపుతూ, సవరించబడింది అని నివేదించినారు. ప్రతివాది యొక్క న్యాయవాది ప్రకారము, అట్టి నిర్వచనము, సంబంధిత వ్యక్తి చేత ఒకసారి చేయబడిన యెట్టి లావాదేవీలను కానీ, షెడ్యూల్ సరుకుల యొక్క ఏ ఒక్క లావాదేవీలకు సంబంధించిన మొత్తమునకు కానీ సూచించదని పేర్కొన్నాడు. ఆ విధంగా ఒక వ్యక్తి, ఒకే సారి 200 క్వింటాళ్ళ కన్నా ఎక్కువ షెడ్యూల్ సరుకులతో లావాదేవీలు చేసినప్పుడు, అతను "వ్యాపారి" మరియ అతడు సరుకులను రవాణా చేయుటకు కూడా "వ్యాపారి" గా పరిగణింపబడుతాడు. ఒకవేళ అవి 200 క్వింటాల్ల కన్నా తక్కువగా వున్నప్పటికి కూడా "వ్యాపారి" గా పరిగణించబడుతాడు. సరిగ్గా చెప్పాలంటే, ఆ కారణము చేత ఆహారధాన్యముల చేత వ్యాపారము చేయబడే వ్యక్తులు, లైసెన్సింగ్ ఆదేశములు, 1991 నందు సూచింబడిన సరుకులతో వ్యాపారము చేయుటకు లైసెన్స్ పొందవలసిన అవసరమున్నది.

9. లైసెన్సింగ్ ఆదేశములు, 1991 నందలి 11వ నిబంధనకు సంబంధించినంత వరకు, అట్టి నిబంధన, ఒక వ్యాపారి, వినియోగదారునికి అమ్ముట, మరియు కొనుటకు సంబంధించిన లావాదేవీల పద్ధతిని గురుంచి మాత్రమే తెలుపుతుందని మరియు అలాంటి సందర్భమునందు, ఇచట ప్రశ్నించబడిన పత్రములన్నియు సరుకు రవాణాతో పాటుగా వుండాలని, సహజంగా ఆశిస్తారని ఇట్టి విషయము 1వ ప్రతివాది, బజరంగ్ రైస్ మిల్ వారికి 3 ఫిబ్రవరి, 2000 నాడు వ్రాసిన ఉత్తరము ద్వారా, తరువాత అట్టి రవాణా చేయబడిన సరుకులకు సంబంధించిన బిల్లు మరియు లైసెన్స్ తో

వస్తాను అని సూచిస్తూ మరియు పిటిషనర్ లకు కూడా, అట్టి పత్రముల అవసరముంటుందన్న విషయము తెలిసినవారేనన్న విషయము తెలుస్తున్నది.

10. న్యాయవాది, ధాన్యమును అట్లు రవాణా చేయుట లైసెన్సింగ్ ఉత్తరువులు, 1991 నందలి నిబందన 11 ఉల్లంఘన అవుతుందని, అందువలన అట్లు రవాణా చేయబడుతున్న సరుకు, సంబంధిత పత్రములు లేనందు వలన జప్తు మరియు వశపరచుకొనుట సరియైనదేనా మరియు ఇచట ప్రశ్నించబడిన ఉన్నత న్యాయస్థానము యొక్క ఆదేశములందు కలుగచేసుకొనుటకు ఎలాంటి కేసు వెల్లడి చేయబడలేదని నివేదించినారు.

11. మేము ఆయా కక్షిదారుల తరపున నివేదించిన, మనవి చేసిన నివేదనలన్నిటిని జాగ్రతగా పరిశీలించిన అనంతరము, ప్రతివాది–రాష్ట్రము తరపున చేసిన వాదనలపై మొగ్గుచూపతలచినాము, ఎందుకంటే – మా అభిప్రాయము నందు లైసెన్సింగ్ ఆదేశములు, 1991, నందు "వ్యాపారి" అన్న పదము యొక్క నిర్వచనము – ఎవరైతే 200 క్వింటాళ్ళ కన్నా ఎక్కువ నిత్యావసర వస్తువులతో లావాదేవీలు జరుపుతున్నారో, వారిని పై నిర్వచనము నందు చేర్చుటకు ఉద్దేశింపబడలేదు. శాసనము యొక్క ఉద్దేశ్యము యేమంటే, "వ్యాపారి" అనువాడు ఎవరంటే అతడు ఒకసారి 200 క్వింటాళ్ళ కన్నా యెక్కువ షెడ్యూల్ ఆహారధాన్యాలతో వ్యాపారము చేస్తాడు, మరియు ప్రస్తుత కేసు నందు జరిగినట్లుగా వ్యక్తిగత లావాదేవీలకు నిర్బందించబడలేదు. రవాణాదారుడు, తనతో మరియు సరుకురవాణాతో పాటుగా లైసెన్సింగ్ ఉత్తరువులు, 1991 యొక్క నిబందన 11 లో చూపబడినట్లుగా, కనీసము, వాటి గుర్తింపు కోసమైన పత్రములను తీసుకొని పోవుట అతని బాధ్యత అయివున్నది. అందువలన, రవాణా చేయబడిన సరుకులు ఉద్దేశించిన ప్రయోజనము కొరకు కాకుండా, వేరొక దానికి వుపయోగించుటకు అవకాశము వుండదు.

12. సూచన కొరకు, లైసెన్సింగ్ ఉత్తరువులు, 1991 యొక్క నిబంధన 11 ను ఈ క్రింద పునరుత్పత్తి చేయబడింది.

> "*నిబంధన 11* – లైసెన్స్ దారుడు ఒక ప్రతి రశీదు, ధరల పట్టిక, వినియోగదారుని పేరు, చిరునామా, లైసెన్స్ నెంబరు, వినియోగదారుడి పేరు మరియు లైసెన్స్ నెంబరు (ఒకవేళ యేదైనా వున్నట్లైతే), లావాదేవీలు జరిగిన తేదీ, అమ్మబడిన పరిమాణము క్వింటాళ్ళలో, మొత్తము ధాన్యము, తీసుకున్న మొత్తము వివరములతో ఒక రశీదు ప్రతిని వినియోగదారునికి ఇచ్చి రెండవ ప్రతిని తన వద్దు ఉంచుకొని, లైసెన్సింగ్ అధికారి లేదా ఎవరైనా అధీకృత అధికారి గట్టిగా అడిగినప్పుడు, తనఖీ కొరకు చూపించాలి."

13. అయినప్పటికి, పైన చూపబడిన నిబంధనలు, అందు సూచింపబడిన పత్రములు, రవాణా చేయబడుతున్న సరుకులతో తీసుకొనిపోవలసినదని సూచించనప్పటికి, సంబంధిత పత్రములు, లైసెన్సింగ్ ఉత్తరువులు, 1991 ప్రకారము ఆహారధాన్యముల రహస్య వ్యా   రము జరుగకుండా రక్షణ వుంటాయి. రశీదు లేదా ధరల పట్టి, మరియు వినియోగదారుని పేరు మరియు లైసెన్స్ నెంబరు, ఏదైనా, లావాదేవీల తేదీ మరియు ధాన్యము అమ్మబడిన పరిమాణము, అట్టి రవాణా చేయబడిన సరుకు, అన్నియు లైసెన్స్ దారుడు చేసిన లావాదేవీలను చూపు పత్రములున్న యెడల అట్టి లావాదేవీల ప్రామాణికతను ఋజువు చేస్తాయి. అందువలన, అట్టి దస్తావేజులన్నియు రవాణా చేయబడు ధాన్యము, ఏదైతే రవాణా చేయబడుతున్నదో, దాని తోడుగా వుండుట అవసరము, అని మా యొక్క అభిప్రాయము.

14. నియంత్రణ ఉత్తరువు, 1997 యొక్క నిబంధన 6(2)కు సంబంధించినంత వరకు, స్వాధీన పరుచు కార్యవర్తనములు, లైసెన్సింగ్ ఉత్తరువులు, 1991 యొక్క నిబంధన 11 ప్రకారము ఆరోపించబడిన ఉల్లంఘన కార్యవర్తనముల ఫలితములపై ఆధారపడి వుంటాయి.

15. అట్టి విషయముల దృష్ట్యా, ఈ ప్రత్యేక అనుమతి పిటిషన్ నందు ప్రశ్నించబడిన ఉన్నత న్యాయస్థానము యొక్క ఉత్తరువులయందు కలుగచేసుకొనుటకు మేము ఎట్టి కారణము చూడలేకున్నాము, కాబట్టి, ప్రత్యేక అనుమతి పిటిషన్ కొట్టివేయబడింది.

ప్రత్యేక అనుమతి పిటిషన్ కొట్టివేయబడింది.

అనువదించబడిన ఆంగ్ల పుటలు:8

అనువదించబడిన సంబంధిత తెలుగు పుటలు: 10

అనువాదకుడు: BVS